**అడల్ట్స్ ఓన్లీ కథ A**

# ఆనాడెట్లాగా

**కె.రాజేశ్వరి**

తెలతెలవారుతోంది. పుష్యమాసం కావటాన వూరంతా తెల్లటి మంచు దుప్పటి కప్పినట్లుంది.

ఎప్పటిలానే ఐదుగంటలకి మెలుకువ వచ్చిన రమ్య దుప్పటి తొలగించి లేవబోయినదల్లా తనచుట్టు అల్లుకొని ఉన్న భర్త చేతుల్ని గమనించి చిన్నగా నవ్వుకొని మెల్లగా విడిపించుకోబోయింది.

''హు..అప్పుడే ఏంట్రా! కాసేపు పడుకోక..'' నిద్రమత్తులోనే రమ్యని ఇంకాస్త దగ్గరగా లాక్కుంటూ అన్నాడు.

''అప్పుడే ఏమిటండి..ఐదయితేను. నేను రోజూ లేచే టైమేగా.. నేనలా లేచి కాసేపు ఎక్సర్‌సైజ్ మొదలెడతానో లేదో 'కాఫీ' అంటూ మధ్యలోనే పిలుస్తారు. లేవనీయండి..'' అంటూ భర్త చేతుల్ని తప్పించబోయింది.

''చలిగా ఉంది. కాసేపు వెచ్చగా ఇలానే పడుకోవోయ్''

''నిన్న మొన్న కూడా ఇలానే చేశారు. ఈరోజన్నా కాసేపు ప్రాక్టీస్ చేయనివ్వండి''

''నీకెందుకోయ్ ఎక్సర్‌సైజులు. సన్నగా, నాజూగ్గా, బంగారు తీగలా ఉంటావు. ఇంకా ఎందుకటు..అంతగా కావాలంటే ఇద్దరం కలిసి చేద్దాంరా.. బ్రహ్మాండమైన ఎక్సర్‌సైజు చెప్తాను. దానివలన మనిద్దరి శరీరాలకి మంచి ఎక్సర్‌సైజే కాక మన మనసుల్ని, శరీరాలని కూడా ఎంతో ఉత్సాహంగా ఉత్తేజంగా ఉంచుతుంది. కమాన్ స్వీటీ..'' అంటూ రమ్యని దుప్పట్లోకి లాగాడు.

పావుగంట తర్వాత....

''చెప్తే వినిపించుకోవుగాని..ఇలాంటి ఎక్సర్‌సైజు మరోటి లేదని ఇప్పుడైనా తెలిసిందా డియర్..?'' కొంటెగా చూస్తూ అడిగాడు.


''అవునాండి.. ఇప్పటివరకు నాకు తెలియదే. తమాషాగా ఉందే..''

''పాపమే...మొగుడ్ని పట్టుకుని వాడు వీడు అంటే కళ్ళుపోతాయ్. ఎస్.దిలీప్‌కి షార్ట్ కట్. స్టైల్‌గా రొమాంటిక్‌గా ఉంది కదాని అలా మార్చుకున్నాను'' బుంగమూతి పెట్టాడు దిలీప్.

''ఇంతకీ ఎక్కడ నేర్చారండి ఈ శృంగార పాఠాలు. వాత్స్యాయనుడి దగ్గరేనా?'' చిలిపిగా అడిగింది.

''కాదోయ్..ఓ శృంగార దేవత దగ్గర''

''దేవతా..ఎవరామె?'' అంటూ లేవబోతున్న రమ్యని రెండుచేతుల్తో బంధించి మరింత గట్టిగా గుండెలకి అదుముకొంటూ.. ''అవును దేవతే మరి..అరటిపండు వలిచి నోట్లో పెట్టినా కొరకలేనంత..అమాయకంగా ఉండే నన్ను పెళ్ళైన మొదటిరాత్రి ఓ దేవత ప్రత్యక్షమై తన ముద్దు మురిపాలతో మురిపించి అందచందాలతో కనువిందు చేసి, నులివెచ్చని కౌగిళ్ళలో కరిగించి తెల్లవార్లు నన్ను నిద్రపోనివ్వక కామకేళి విన్యాసాల్లో ముంచి తేల్చింది. అందాలంటే..అవి అందాలా..ప్రకృతి



ఇంతకీ ఈ విషయం తమరికి ఎవరు చెప్పారో?'' నైటీ హుక్స్ పెట్టుకుంటూ చిలిపిగా అడిగింది.

''ఎవరేంటోయ్..ది గ్రేట్ సెక్సాలజిస్టు ఎస్.డి.లిప్..''

''ఎస్.డి.లిప్పా..వాడెవడండి బాబూ.. పేరు

నంతా రాశిలా పోసినట్లుంటేను. అసలు..ఎన్నెన్ని అందాలు ఎన్నెన్ని చందాలు.. నాకున్నవేమో రెండే కళ్ళు. ఏవి చూడాలి..ఎలా చూడాలి..? అని ఏకవి అన్నాడో కాని తొలిసారిగా అన్నేసి అందాలని ఒక్కసారే చూసేసరికి నా పరిస్థితి ఘోరంగా తయారైంది.

తుమ్మెద రెక్కల్లాంటి కురులు, నదిలో కదలాడే చేపపిల్లల్లాంటి కళ్లు, సంపంగి లాంటి ముక్కు, లేలేత తమలపాకుల్లాంటి పల్చటి చెక్కిళ్ళు, వూరించేలా గులాబిరంగులో ఉన్న సన్నటి పెదాలు, పెసరబద్దంత పుట్టుమచ్చతో ముద్దాడాలనిపించేలా ఉండే చిన్ని గడ్డము, శంఖం లాంటి మెడ, దానికింద'' ఇంకా చెప్పబోతుంటే అప్పటికే సిగ్గు బరువుతో కనురెప్పలు వాలిపోయి మొహమంతా అరుణిమ దాల్చగా చటుక్కున భర్త పెదాలని తన పెదవులతో బంధించింది.

''ఎటూ సండేనే కదా..ఈ రోజంతా ఇలానే ఉండిపోరాదూ..''

చిలిపిగా చూస్తున్న భర్తని రెండుచేతుల్తో దూరంగా నెట్టి ''అబ్బ..ఎంతాశ...త్వరగా బ్రష్ చేసుకురండి. కాఫీ తెస్తాను'' అంటూ లేచింది.

భర్త అల్లరికి నవ్వుకుంటూ వరండాలో పడి ఉన్న న్యూస్ పేపర్ని తెచ్చి టీపాయ్ మీద పెట్టి వంటింట్లోకి వెళ్ళింది.

సోఫాలో కూర్చుని పేపరు తిరగేస్తున్న భర్త చేతికి కాఫీ కప్పు అందించి వెనక్కి తిరిగిందో లేదో కడుపులో తిప్పినట్లై గబుక్కున వాష్ బేసిన్ దగ్గరకెళ్ళి భళ్ళున వాంతి చేసుకుంది.

అది చూసి చేతిలో కప్పుని టీపాయ్ మీద పెట్టి కంగారుగా వెళ్ళి రమ్యని పట్టుకొని ''ఏమైంది రమ్యా! ఉదయాన్నే ఏమిటిలా వాంతి చేసుకున్నావు'' అన్నాడు.

''ఏమోనండి. కడుపులో తిప్పినట్లైంది. రెండ్రోజుల నుండి ఇలానే ఉంటుంది'' భర్త కంగారు చూసి చిన్నగా చెప్పింది.

''రెండ్రోజుల్నుండి ఉంటే చెప్పలేదేం మరి'' అంటూ రమ్యని మెల్లగా సోఫాలో పడుకోబెట్టి షర్టు తొడుక్కుంటూ నాలిగిళ్ళవతలున్న డాక్టరు గారి ఇంటికి పరిగెత్తాడు. నిద్రపోతున్న డాక్టరుని లేపి మరీ తీసుకొచ్చాడు.

రమ్యని పరీక్ష చేసి ''అబ్బ..ఎంత కంగారు పెట్టావయ్యా..షి ఈజ్ ప్రెగ్నెంట్..వామిటింగ్ తగ్గటానికి, బలానికి మెడిసిన్స్ రాస్తున్నాను. అవి వాడి నాల్రోజుల తర్వాత ఓసారి తీసుకొచ్చి చూపించు'' అంటూ ప్రిస్క్రిప్షన్ రాసిచ్చి వెళ్ళిపోయింది.

డాక్టరుగారు వెళ్ళటంతోనే రెండుచేతుల్తో రమ్యని పైకెత్తి గిరగిరా తిప్పి మంచం మీద పడుకోబెట్టి ''హాయ్ స్వీటీ! నువ్వే ఓ పాపాయివనుకుంటే నీకింకో పాపాయా..! అబ్బ నాకెంత సంతోషంగా ఉందో తెలుసా!'' అంటూ రమ్యని ముద్దులతో ముంచెత్తి ఆనందం పట్టలేక పక్కనే ఉన్న ఫోనందుకొని తల్లిదండ్రులకి, అత్తమామలకి విషయం చెప్పేశాడు.

మర్నాడు సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చేసరికి ఇంట్లో ఉన్న అత్తమామల్ని చూసి ఆనందించాడే కాని తీరా విషయం తెలిశాక తొందరపడి ఫోనెందుకు చేశానా.. అని బాధపడ్డాడు.

''చూడల్లుడూ! విషయం తెలిసి అందరం ఎంతో సంతోషించాము. సంక్రాంతి కూడా దగ్గర్లోనే ఉందికదా. ఆఫీస్‌కి లీవ్ పెడితే మీ ఇద్దర్నీ మాతోపాటు తీసికెళ్దామనుకొంటున్నాము''

''అదేంటి మామయ్యగారు. పండగింకా వారం పదిరోజులుంటేను. ఇప్పటినుండి లీవ్ పెట్టాలంటే మాటలా..పైగా మా ఆఫీస్‌లో ఈ వారంలో ఇన్‌స్పెక్షన్ కూడా వుంది. పండక్కి వస్తాంలెండి.''

''నీకు వీలుకాకపోతే మాతోపాటు అమ్మాయిని పంపించు. అదసలే వట్టి మనిషి కూడా కాదు. ఈ టైంలో ఏవేవో తినాలనిపిస్తుందట. వాంతులవి తగ్గేవరకు ఈ పదిరోజులు మాదగ్గరుంచుకుంటాము... ఏమంటావు?'' అన్నట్లు చూస్తున్న అత్తమామల వైపు చూసి 'ఏం చెప్తానా..' అని దూరంగా నిలబడిన రమ్య వైపు సీరియస్‌గా చూసి ''మీ ఇష్టం'' అంటూ బెడ్ రూంలోకి వెళ్ళాడు.

గదిలోకొచ్చిన రమ్యని చూసి ''అలా బొమ్మలా నిలబడకపోతే, ఇప్పుడు కుదరదు పండక్కి ఇద్దరం కలిసి వస్తాం అని చెప్పొచ్చుగా. ఎంతైనా మీ ఆడాళ్ళకి పుట్టింటివాళ్ళని చూడగానే మొగుడనేవాడు గుర్తురాడులే'' అంటూ విరుచుకుపడ్డాడు.

''నేనేం చెయ్యనండి. అప్పటికీ మీరొచ్చేవరకు ఎంతగానో చెప్పి చూశాను. నామాట వింటేగా..''

''ఏంటి..ఏం చెప్పావంట..నేనిక్కడ లేకపోతే మావారికి భోజనానికి ఇబ్బంది. హోటలు తిండి ఆయనకి సరిపడదు. నన్నొదిలి ఒంటరిగా అసలు ఉండలేరు అని చెప్పలేవూ''

''ప్లీజ్..నా బుజ్జి కదూ! ఈ ఒక్కసారికి నామాట వినండి. నేనెంత చెప్పినా వాళ్ళు నా మాట వినటం లేదు. పైగా అమ్మమ్మ, తాతయ్య కాబోతున్నారన్న సంతోషంతో ఉన్నారు. వాళ్ళకి మాత్రం ఎవరున్నారు.. నేనొక్కదాన్నే కదా..ఏ ముద్దు ముచ్చటైనా నాతోనే కదా వాళ్ళకి. పైగా బామ్మ కూడా

## అమీషా రూటేవేరు

'పేరులో ఏముంది?' అని ఇప్పుడెవరినైనా అడిగితే చాలా ఉంది అని బదులిస్తారు. ఎందుకంటే రెండు సినిమాల్లో నటించి సక్సెస్ దరి చేరకపోతే వెంటనే తమ పేరు చివరో ముందో అక్షరాలు తగిలించుకుంటుంటారు తారలు. ఊరి పేర్లలాగే తారల పేర్లు కూడా మారిపోతున్న రోజులివి. అయితే వీటికి తాను అతీతం అంటోంది అమీషా పటేల్. కుటుంబసమస్యలతో పాటూ కెరీర్‌లో ఒడిదుడుకులెదుర్కొంటున్న అమీషాని పేరు మార్చుకోమని ఆమె ఫ్రెండ్స్ వత్తిడి తీసుకొచ్చారట. అయితే ఇందుకు ససేమిరా అందిట అమీషా.



నన్ను తీసుకురమ్మని మరీ మరీ చెప్పిందట. ప్లీజ్. ఈ ఒక్కసారికి వాళ్ళమాట కాదనకండి. ఎంత..ఒక్క వారంరోజులేగా..''

అంతగా బ్రతిమాలుతున్న భార్యని చూడగానే కాస్త మెత్తబడ్డాడు.

''నీకేం చెప్తావులే వారమేగా అని. అమ్మో..అన్ని రోజులు నిన్నొదిలి ఎలా ఉండాలి. అసలు..ఫోన్ చేసి చెప్పటం నాది తప్పైంది. ఇలా ఫోన్ చేశానో లేదో పనీ పాటా లేనట్లు తెల్లారేసరికల్లా దిగబడ్డారు. సర్లే..ఇక తప్పేదేముంది..వెళ్ళు. ఐతే ఓ కండిషన్..ఈ రాత్రంతా నేను చెప్పినట్లు వినాలి'' అంటూ రమ్యని చెయ్యి పట్టి మీదకి లాక్కున్నాడు.

తెల తెల వారుతుండగా అలసి సొలసి భార్య గుండెల మీద తల వాలుస్తూ ''పండగ వరకు ఆగేదెట్లారా స్వీటీ..'' అన్నాడు.

తలెత్తి భర్త నుదుటిమీద ప్రేమగా ముద్దాడి ''ఈ రాత్రంతా జాగారం చేయించారుగా. ఈ రాత్రిని గుర్తు చేసుకొంటూ పడుకోండి. ఇట్టే వారం రోజులు గడిచిపోయి పండక్కి మా వూళ్ళో వుంటారు'' అన్నది.

''వూళ్ళో కాదోయ్..నీ ఒళ్ళో..''

''ఛీ..ఎప్పుడు అవే మాటలు..''

★ ★ ★

పండగకి నాల్రోజుల ముందే అత్తారింటికెళ్ళి కనుమెళ్ళిన మర్నాడు రమ్యని తీసుకొని వచ్చాడు. ఆ రాత్రి దగ్గరికి రాబోతున్న భర్తని చూసి ''ప్లీజ్! ఈరోజు వద్దండి. జర్నీ చేయటంతో బడలికగా వుంది'' అన్నది రమ్య.

''సారీరా..పడుకో హాయిగా'' అంటూ భార్య చుట్టూ చెయ్యి వేసి పసిపిల్లలా గుండెలకి హత్తుకొని పడుకున్నాడు.

మర్నాడు కూడా దగ్గరవబోతున్న భర్తని ''ఒళ్ళంతా కొంచెం నొప్పులుగా ఉందండి'' అంటూ వారించింది.

నాలుగురోజులు ఇలానే ఏవేవో వంకలు పెట్టి ఐదోరోజు దగ్గరైంది. మళ్ళీ నాలుగైదు రోజులు దూరంగా ఉంచేసింది. అలా అలా రెండు నెలలు గడిచాయి. దిలీప్ మొదట నిజంగా అనారోగ్యమేమోనని కంగారుపడ్డాడు. తర్వాత ప్రెగ్నెన్సీ టైంలో ఆడవాళ్ళకి ఇంట్రెస్టు ఉండదేమో అనుకున్నాడు. అలాగని సరిపెట్టుకోలేకపోయాడు. అందాలు చిందే శృంగార దేవతలాంటి భార్యని పక్కనుంచుకొని రోజుల తరబడి మడికట్టుక్కూర్చోవాలంటే చాలా అసహనంగా ఫీలవసాగాడు. అసలు అనుమానం తీర్చుకోవాలని తన డాక్టరు ఫ్రెండ్‌కి ఫోన్ చేసి విషయం చెప్పాడు.

అంతా విని ''నువ్వనుకుంటున్నట్లు ఏమీ ఉండదు. నెలలు నిండేవరకు ఎంజాయ్ చెయ్యొచ్చు. నీ వైఫ్‌కి మనసులో ఏమైనా భయాలుకాని అనుమానాలు కాని ఉన్నాయేమో అడిగి చూడు. అలాంటివేమి లేకుంటే అప్పుడు నాదగ్గరికి తీసుకురా..'' అన్నాడు నవ్వుతూ.

ఆ రాత్రి కూడా దగ్గరవబోతున్న భర్తని వారించి పక్కకి తిరిగి ముడుచుకొని పడుకుంది.

అది చూసి ''అసలేమిటి నీ ఉద్దేశం..? మీ వూరు వెళ్ళొచ్చినప్పటినుండి చూస్తున్నాను. మూడీగా ఉంటున్నావు. నాతో కూడా సరిగా ఉండట్లేదు. మీవాళ్ళమీద బెంగా..లేక నామీద మోజు తగ్గిందా? ఇదివరకు వేళాపాళా లేకుండా ఎప్పుడు పిలిచినా గువ్వలా వచ్చి గుండెలమీద వాలిపోయేదానివి.

అలాంటిది ఇప్పుడేమైంది నీకు..? నేనంటే నీకు ఎందుకింత అయిష్టత ఏర్పడింది.


నీ మనసులో నేను కాక మరెవరైనా ఉన్నారా? చెప్పు రమ్యా..సమాధానం చెప్పు'' అంటూ ఆవేశంగా రమ్యని తన వైపు తిప్పుకున్నాడు.

ఆ మాటలకి రమ్య కళ్ళల్లో నీళ్లు చిందాయి. ''ఏం మాటలండి అవి.

మీరు తప్ప నా మనసులో ఎవరు లేరు. నన్ను నమ్మండి'' అన్నది దుఃఖంతో గొంతు బొంగురుపోగా. రమ్య కళ్ళలో కనిపించిన కన్నీరు, ఆమె మొహంలోని అమాయకత్వం చూసి ఓ క్షణం చలించిపోయాడు. మళ్ళీ అంతలోనే తమాయించుకొని ''మరేమిటిదంతా..ఎందుకు నన్నిలా సాధిస్తున్నావ్..'' అన్నాడు కోపంగా.

''ప్లీజ్..నా మాట నమ్మండి. కారణమంటూ ఏమీలేదు.''

''లేదు. ఏదో ఉంది. దాస్తున్నావ్ నానుండి. అదేమిటో చెప్పకపోతే నామీద ఒట్టే..రేపటి నుండి నీవైపు చూడటమే కాదు నీతో మాట్లాడటం కూడా మానేస్తాను''



భర్త కోపం చూసి ''చేసిందంతా మీరు చేసి నన్నంటారేం?'' అంది రోషంగా.

''నేనా..నేనేం చేశాను..?''

''పండక్కి మా వూరొచ్చినప్పుడు మీరేం చేశారు?''

''నేనేం చేశాను రమ్యా. నేనున్నన్ని రోజులు తప్పుగా ఏం ప్రవర్తించలేదే..''

''అబ్బ..ఏమి ఎరగనట్లు ఆ మాటలు చూడు. ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్ ఉంది, పండగరోజుక్కాని రావటానికి కుదరదని చెప్పి నేను వెళ్ళిన నాలుగోరోజుకల్లా వచ్చేశారా లేదా?''

''అవును. ఇన్‌స్పెక్షన్ ముందే అయిపోవటంతో మూడురోజులు లీవ్ పెట్టి వచ్చాను. ఆ విషయం అప్పుడే నీతో చెప్పానుగా. అయినా దాన్లో తప్పేముంది?''

''వచ్చీరావటంతోనే అమ్మానాన్నా బజారుకెళ్ళారని తెలిసి పట్టపగలే నన్ను గదిలోకి లాకెళ్ళి తలుపులు మూసేశారు..అది కాస్తా బామ్మ చూడనే చూసింది''

''చూస్తే చూడనీ. నేనేం పరాయివాడి పెళ్ళాంతో సరసాలాడలేదే..''

''అదే ఇప్పుడు కొంప ముంచింది. ఏంటే నీ మొగుడు నిన్నొదిలి క్షణం కూడా ఉండేలా లేడు. నువ్విలా వచ్చావో లేదో నాలుగో రోజే దిగబడ్డాడు. పైగా వచ్చీ రావటంతోనే పట్టపగలే...హవ్వ..ఇలాగైతే రేపు నువ్వు పురిటికి వస్తే ఎలా ఉండగలడే..? నీ మొగుడి ఆత్రం, వాలకం చూస్తుంటే నువ్విక్కడ బిడ్డనెత్తుకొని వెళ్ళేసరికి అక్కడ నీకో సవితిని చూసిపెట్టేలా ఉన్నాడు.

అప్పట్లో మీ తాతగారు కూడా ఇంతే నమ్మా, నేనిట్లా నీ మేనత్తని కంటానికి

## ఆనందానుభూతి

**జీవితంలో కొన్ని సంఘటనలు మరపురాని మధురానుభూతిని మిగులుస్తాయి. న్యూయార్క్‌లో ఈమధ్య తన పుట్టినరోజుని వెరైటీగా జరుపుకున్నాడీ నటుడు. 'నా బర్త్‌డే చాలా హేపీగా జరిగింది. చాలా ఎంజాయ్ చేశా' అంటున్నాడు తుషార్ కపూర్. అన్నట్టు తుషార్ పత్రికలవారితో చాలా క్లోజ్‌గా మూవ్ అయ్యాడు. 'నన్నేమీ అడక్కండి. అబద్ధాలు నాచేత చెప్పించకండి' అంటూ ఎంతో చమత్కారంగా మాట్లాడాడట.**

పుట్టింటికి వచ్చానో లేదో ఆయనగారలా చిన్నిల్లు సెటిల్‌చేసుకున్నాడు. సగం ఆస్తి దానికి ధారపోయటమే కాక ఇద్దరూ కలిసి బతికినన్నాళ్ళు నన్ను వేధించుకు తిన్నారు. అందుకే తల్లీ! నీ బతుకూ్కడా నాలాగా కాకూడదనే నేనింతలా చెప్పటం. ఇప్పట్నుండే మీ ఆయన్ని ప్రతిరోజు దగ్గరికి రానివ్వకుండా కాస్త అదుపులో ఉంచు. లేకపోతే నీ కాపురానికూ్కడా ముప్పు తప్పదు'' అన్నది.

రమ్య చెప్పిందంతా వినేసరికి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు దిలీప్‌కి.

భార్యకి దగ్గరగా జరిగి ''చూడు రమ్యా! మీ తాతగారిలాంటివాళ్ళు ఆరోజుల్లోనే కాదు..ఇప్పటికీ కొంతమంది ఉన్నారు. ఇంట్లో అందమైన భార్యల్ని ఉంచుకొనే పరాయి స్త్రీలతో సంబంధాలు పెట్టుకొని ఎన్నో రకాలుగా నాటకాలు ఆడుతూ అదేదో పెద్ద హీరోయిజం అనుకుంటారు.

మగవాళ్ళే కాదు. ఆడవాళ్ళల్లో కూడా అలాంటివాళ్ళు ఉన్నారు. అలాంటప్పుడు వీళ్ళకి పెళ్ళిళ్ళెందుకో అర్థం కాదు.

ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ..నాతిచరామి..అంటూ వేదమంత్రాల సాక్షిగా, అగ్ని సాక్షిగా ప్రమాణాలు చేస్తారే..అసలా ప్రమాణాల గురించి, పెళ్ళిలో ఉన్న పవిత్రత గురించి తెలుసా వీళ్ళకి..?

భార్యాభర్తలంటే ఎవరు? ఒకే నాణానికి ఉన్న బొమ్మా బొరుసు లాంటివాళ్ళు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, పెళ్ళి పేరుతో ఒక్కటై..అప్పటివరకు ఏ పరిచయం లేకపోయినాసరే..మనసా, వాచా, కర్మణా ఒక్కటిగా మెలుగుతారు. దాదాపు పాతికేళ్ళు ఎంతో ప్రేమగా కని పెంచిన తల్లిదండ్రులను, ఎంతో ఆప్యాయతానురాగాల్ని పంచిన తోబుట్టువులను కూడా మరిపింపచేసేదే భార్యాభర్తల అనుబంధం. అంతటి పవిత్రమైన, మహోన్నతమైన బంధాన్ని అపవిత్రం చేసేవాళ్ళంటే నా దృష్టిలో పశువులకన్నా హీనం. అలాంటి పశువులతో ఎప్పుడూ కూడా నన్ను పోల్చకు.

ప్రాణం పోయినాసరే పరాయి స్త్రీలతో అలాంటి నీచమైన సంబంధాలు ఎప్పుడూ పెట్టుకోను. అసలలాంటి ఆలోచనలు కల్లో కూడా రానివ్వను.

అసలు జీవితంలో ఒక వంతు తల్లిదండ్రుల దగ్గర గడిపితే, మిగిలిన మూడొంతులు జీవిత భాగస్వామితోనే గడపాలి. ఆ మూడొంతుల జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలంటే భార్యాభర్తల మధ్య నమ్మకమనే గట్టి పునాది ఉండాలి.

ఆ నమ్మకమే లేనినాడు జీవితం నరకప్రాయమవుతుంది.

ఎవరి విషయమో ఎందుకు? మన సంగతే చూడు. మొన్నటివరకు ఎటువంటి అనుమానాలు లేకుండా నువ్వే నేనుగా, నేనే నువ్వుగా ఎంతో ఆనందంగా, అన్యోన్యంగా గడిపాము. స్వర్గమంటే ఎక్కడో లేదు మనింట్లోనే ఉందన్నంత సంతోషంలో మునిగి తేలాము.

ఇప్పుడు చూడు..మీ బామ్మ చిన్న అనుమానాన్ని నీలో కలిగించేసరికి ఈ రెండు నెలలు నువ్వెంత బాధపడ్డావో, నన్నెంత బాధపెట్టేవో నీకే తెలుసు. నీనుండి అసలు విషయాన్ని రాబట్టటానికే నేనింత కఠినంగా మాట్లాడాను.

ఎప్పుడైనా నామీద నీకేదైనా అనుమానం వచ్చిదంటే వెంటనే అడిగేసెయి. అంతేకాని మనసులో ఉంచుకొని లేనిపోనివి వూహించుకొని బాధపడుతూ కూర్చోకు.

భార్యాభర్తల మధ్య ఎటువంటి అనుమానాలు కాని రహస్యాలు కాని ఉండకూడదు. తెలిసిందా?''

భర్త మాటలకి అనుమానాలన్నీ తొలగిపోయి మనసంతా హాయిగా ప్రశాంతంగా ఉంది రమ్యకి.

''అనుమానం కాదుకాని నేనొకటి అడుగుతాను. చెప్తారా?''

''ఏమిటది?''

''మరేం లేదు. ఒక్కరోజు కూడా నాతో గడపకుండా ఉండలేరే..మరి..రేపు నేను డెలివరీకి వెళ్తే అన్నేసి రోజులు ఎలా ఉండగలరు..'' భర్త గుండెల మీదున్న వెంట్రుకలతో ఆడుకొంటూ అడిగింది.

''చూడు రమ్యా! సెక్స్ అనేది జీవితంలో ఒక భాగామే కాని అదే జీవితం కాదు. కొత్తగా పెళ్ళైంది. వయసులో ఉన్నాం. కావలసినంత ఏకాంతం ఉంది.

మరి..ఇలాంటప్పుడు ఎంజాయ్ చెయ్యక ఇంకెప్పుడు చేస్తాం..రేపు ఒకరిద్దరు పిల్లలు పుడితే మనకి ఏకాంతం ఎటూ ఉండదు.

ఒకవేళ ఉన్నా కూడా వాళ్ళని పెంచి, పెద్ద చేసే బాధ్యతలు నెత్తిన పడటంతో మనకి తెలియకుండానే సెక్సు మీద ఆసక్తి తగ్గుతుంది. అందుకే...వయసు, వేడి ఉన్నప్పుడే అనుభవించాలి...ఆనందించాలి. యవ్వనమనేది జీవితంలో ఒక్కసారే వస్తుంది.

అలాగని నువ్వు లేనప్పుడు ఆ ఆనందాన్ని మరొకరితో పంచుకుంటాననుకోకు. అలాంటివాణ్ణే అయితే మొన్న నువ్వు వూరెళ్ళినప్పుడే మరొకరితో ఎంజాయ్ చేసేవాణ్ణే కాని అంతదూరం నీకోసం పరిగెత్తుకు వచ్చేవాణ్ణి కాదుగా. ఆ మాత్రం ఆలోచన కూడా రాలేదా నీకు? నువ్వెక్కడ ఉన్నా ఎంత దూరాన ఉన్నా సరే రోజులు, వారాలే కాదు నెలలు, సంవత్సరాలైనా కూడా నీ వూహల్లోనే ఉంటూ అప్పటివరకు మనం గడిపిన మధురమైన రాత్రుల్ని వూహించుకుంటూ నీకోసం ఎదురుచూస్తూ గడుపుతాను. అలా ఎదురుచూట్టంలో కూడా ఓ మాధుర్యముంటుంది తెలుసా..''

భర్త మాటలకి మనసంతా ఆనందంతో నిండిపోయింది.

'అసలీ బామ్మకి బుద్ధిలేదు.

అనవసరంగా ఏవేవో చెప్పి భయపెట్టింది. మనసులో ఇష్టంలేకపోయినా బలవంతాన ఆయన్ని కావాలని దూరంగా ఉంచాను ఇన్నిరోజులు. చెప్పిందే అనుకో..నా బుద్ధి ఏమైంది..అనవసరంగా ఆ ముసిల్దాని మాటలు నమ్మి ఇన్నిరోజులు వేస్టు చేసుకున్నాం' అనుకొని పైకి మాత్రం..

''హు..ఏం మొగుడో..ఏమో..పెళ్ళై ఏడాది కూడా కాలేదు. ఇప్పుడే ఇలా ఉపన్యాసాలతో కాలం గడుపుతుంటే ఇక ముందు ముందు ఇలాంటి ముసలి మొగుడితో ఎట్లా వేగాలిరా దేవుడా'' అని చిలిపిగా అంటూ ఎదురుగా ఉన్న ఏడుకొండలవాడి ఫోటోకి దణ్ణం పెట్టింది.

రమ్య మాటల్లోని చిలిపితనాన్ని అర్థం చేసుకొని ''ఏయ్ నిన్ను..'' అంటూ రమ్యని బెడ్‌మీదికి తోసి ''అలిగేదీ నువ్వే..అల్లరి చేసేదీ నువ్వే..పైగా నన్ను ముసలి మొగుణ్ణంటావా..ఉండసలు నీ పని చెప్తా..ఈ రాత్రి ఎలా నిద్రపోతావో చూస్తా'' అంటూ రెండుచేతుల్తో గట్టిగా కౌగిట్లో బంధించాడు.

అప్పటివరకు కొబ్బరి ఆకుల సందుల్లోనుండి కిటికీ గుండా వీళ్ళిద్దర్నీ గమనిస్తున్న పున్నమి చంద్రుడికి మనసులో ఏ చిలిపి కోరిక కలిగిందో మరి తాళలేక తారని వెతుక్కుంటూ మబ్బులచాటుకి తప్పుకున్నాడు.

